RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

ఫిబ్రవరి : 15 గురువారం సంపుటి : 28 సంచిక : 35



2లో

## ఎపిఐఐసి చైర్మన్ జంకె ను సత్కరించిన మునిసిపల్ కౌన్సిలర్లు

# ఎమ్మెల్యే అన్నా కు ఘన స్వాగతం పలికిన పొదిలి నాయకులు

### - రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైసీపీ గెలుపుకి సహకరించాలని కోరిన ఎమ్మెల్యే అన్నా






అగ్ని న్యూస్, పొదిలి: మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా పొదిలి పట్టణానికి విచ్చేసిన గిద్దలూరు శాసన సభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబుకి వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా ను పలువురు వైసీపీ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మెహన్ రెడ్డి ఆశీస్సులతో ప్రజలకు సేవ చేసేందుకు మరోసారి అవకాశం కల్పించారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకి కృషి చేసి మన ప్రాంతాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్దామన్నారు. ఈ కార్యక్రమం లో మర్రిపూడి ఎంపిపి వాకావెంకటరెడ్డి, పొదిలి మాజీ జడ్పీటీసీ సాయి రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ నరసింహారావు, వైసీపీ నాయకులు రమణారెడ్డి , వెంకటేశ్వర్లు, మాజీ ఎయంసీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిట్స్ లో వసంత పంచమి వేడుకలు



2లో

## ఏకేవీకే లో వైభవంగా శ్రీ సరస్వతీ మాత విగ్రహ ప్రతిష్ట

### - పాల్గొన్న స్వామీజీలు









ఒంగోలు: ఒంగోలు పట్టణంలో ఉన్న ఆంధ్రకేసరి విద్యా కేంద్రం (ఏకేవీకే)లో బుధవారం శ్రీ సరస్వతీ మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా నిర్వహించారు. హోమాది కార్యక్రమాలు వేదమంత్రాల నడుమ కమనీయంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి విగ్రహం ప్రతిష్ట జయజయధ్వానాల నడుమ పూర్తి చేశారు.

2లో

## 3వ వార్డులో బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీ కార్యక్రమం



అగ్ని న్యూస్, పొదిలి: కందుల విఘ్నేష్ రెడ్డి ఆధ్వర్యంలో పొదిలి పట్టణం లో 3 వ వార్డ్ లో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.హరతులు, పూలదండలు, శాలువాలతో బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. నలభై సంవత్సరాలు విలువలతో కూడిన రాజకీయాలకు పెట్టిందే పేరు చంద్రబాబు నాయుడు అని ఇంటింటికి తిరిగి తెలుగుదేశం నాయకులు కార్యక్రమం చేపట్టారు. అక్రమంగా కేసులో ఇరికించి చంద్రబాబునాయుడు ను ఇబ్బంది పెట్టిన ఈ ప్రభుత్వం త్వరలో పతనం అవుతుందని తెలిపిన తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పొదిలి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక వాసవి విద్యానికేతన్ లో సరస్వతి దేవి పుట్టినరోజు అయిన వసంత పంచమి ని పురస్కరించుకొని పిల్లలకి అక్షరాభ్యాస కార్యక్రమం డైరెక్టర్ ప్రిన్సిపాల్ కె రంగయ్య, ఏఓ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సుమారు వంద మంది విద్యార్థులు తమ తల్లిదండ్రులతో అక్షరాభ్యాసం జరిపించుకున్నారు. సరస్వతి దేవి పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం బ్రాహ్మణుల వేద మంత్రోచ్చారణతో తల్లిదండ్రులు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం పిల్లలకు ప్రసాద వితరణతో పాటు పలక బలపం ప్యాకెట్లు పంచిపెట్టారు.సంస్కృతి సంప్రదాయాలతో అక్షరాభ్యాసం నిర్వహించినందుకు తల్లిదండ్రులు ఆనందంగా ఉందని తమ అభిప్రాయాన్ని తెలిపారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో:

## ఎపిఐఐసి చైర్మన్ జంకె ను సత్కరించిన మునిసిపల్ కౌన్సిలర్లు



అగ్ని న్యూస్,మార్కాపురం: ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ చైర్మన్ గా నియమించబడ్డ మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి ని మార్కాపురం మునిసిపల్ కౌన్సిలర్ లు ఘనంగా సత్కరించారు. బుధవారం జవహర్ నగర్ కాలనీలో గల జంకె స్వగృహంలో కౌన్సిలర్ లు కలిసి దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.జంకెను సత్కరించిన వారిలో వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాస్, కౌన్సిలర్ లు డాక్టర్ కనకదుర్గ, అరుణ,కరిముల్ల,షెక్షావలి, నాయకులు ఉత్తమ్ తదితరులు ఉన్నారు.

## కిట్స్ లో వసంత పంచమి వేడుకలు

అగ్ని న్యూస్,మార్కాపురం: కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో వసంత పంచమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు.కాలేజీలో వసంత పంచమి సందర్భంగా పూజ కార్యక్రమం ఏర్పాటు చేసి, సరస్వతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు బొడ్డుపల్లి దత్తయ్య శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజా కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి,ఏఓ బచ్చు ప్రభాకర్ పి. అనిల్ కుమార్,జెవి అనిల్ కుమార్ , పి. రామ్మోహన్,కే రాముడు, కే కిషోర్ బాబు,ఏ. అమృతవల్లి, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏకేవీకే లో వైభవంగా శ్రీ సరస్వతీ మాత విగ్రహ ప్రతిష్ట

అర్చకస్వాములు ప్రతిష్ట మహోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. ప్రతిష్ట మహోత్సవం లో శ్రీ అచలానంద ఆశ్రమం పీఠాధిపతి పూజ్య శ్రీ పరిపూర్ణ సిద్దానంద స్వామి,చిన్మయమిషన్ స్వామి పూజ్య శ్రీ సత్యాత్మానందులు పాల్గొన్నారు. హెూమాది కార్యక్రమాలలో కళాశాల కమిటీ అధ్యక్షులు మండవ నాగేశ్వరరావు, ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ తడికమళ్ళ హరిప్రసాద్, కళాశాల కార్యదర్శి చెంచురామయ్య,ఉపాధ్యక్షుడు సివి రామకృష్ణ, సహాయ కార్యదర్శి తిరువాయ్ కుమార్, సభ్యులు బత్తిన మహేష్, సునీల్ కుమార్ రెడ్డి,అమృత వల్లీదేవి, ప్రిన్సిపల్ కోలగట్ల వెంకటేశ్వరరెడ్డి, ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ రాంప్రసాద్, తులసి సూర్య ప్రకాష్,మక్కపాటి వెంకటేశ్వర్లు, కాళంరాజు రామకృష్ణ, సీతారామరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో కంభం రోడ్డు కమల హ్యాపీ హెూమ్స్ నందు సిమెంటు రోడ్లు పనులను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ,చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ పెనుగొండ కేశవరావు,బిజెపి మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పీవీ కృష్ణారావు వార్డ్ కౌన్సిలర్ ప్రసాద్ కాంట్రాక్టర్, ఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె ఒప్పంద జీవోలను విడుదల చేయాలి




అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కార్మికుల సమ్మె 2023 డిసెంబర్ 26వ తేదీ నుండి 2024 జనవరి 9వ తేదీ వరకు 16 రోజులు సమ్మె నిర్వహించారు.ఈ సమ్మె సందర్భంగా గ్రూప్ ఆఫ్ మినిస్టర్లు రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులతో జరిగిన డిమాండ్స్ జీవోలను రిలీజ్ చేయలేదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య ప్రభుత్వాన్ని డివాండ్ చేశారు.మునిసిపల్ కార్మికుల సమ్మె పోరాటాన్ని వాయిదా వేసి నెల రోజులు అవుతున్నా కార్మిక సంఘాలతో కుదుర్చుకున్న సమ్మె ఒప్పందం డిమాండ్స్ ను కాలయాపన చేయడం సరైంది కాదన్నారు.పెంచిన వేతనానికి, రిటైర్మెంట్ బెనిఫిట్ , కార్మికుడు చనిపోతే ఎక్స్గ్రేషియా, మట్టి ఖర్చులు , జీవోలు రిలీజ్ చేయాలని అన్నారు. చర్చల సందర్భంగా ఏ విధమైన షరతులు లేకుండా సమ్మె కాలం వేతనం చెల్లిస్తామని ఒప్పుకున్న ప్రభుత్వం ఇప్పుడు అందుకు భిన్నంగా 17 రోజులకు సమానంగా సెలవుల దినంలో పనిచేయాలని నిబంధన విధించడం ఏ మాత్రం సమర్ధనీయం కాదని , వెంటనే షరతులను ఉపసంహరించి సమ్మె కాల వేతనం కార్మికుల కొందరికి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారి అయిన ఈ సామెల్ కు వినతి పత్రం అందజేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి నాగయ్య,ఎం మురళి, కే బాలయ్య పి రవికుమార్,రవణమ్మ, డి వెంకటయ్య పాల్గొన్నారు.

## వైకాపా నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి



అగ్ని న్యూస్, దర్శి: బుధవారం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని రీజనల్ కో ఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి, జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి ,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ,దర్శి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి లు పాల్గొన్నారు.



## మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన డాక్టర్ ఏలూరి

అగ్ని న్యూస్,మార్కాపురం: ఉమ్మడి రాష్ట్రంలో బిజెపి అభివృద్ధి కోసం కృషి చేయాలని మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ ఏలూరి కి సూచించారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్ కిరణ్ కుమార్ రెడ్డిని బుధవారం ఉదయం ఆయన నివాసంలో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.ఇటీవల ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి సమక్షంలో డాక్టర్ ఏలూరి బిజెపిలోకి చేరిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మీలాంటి యువకులు బిజెపి లోకి చేరడం శుభ పరిణామమని పేర్కొన్నారు.

## ఓంసాయి వికాస్ విద్యానికేతన్ లో అక్షరాభ్యాస కార్యక్రమం






అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక మార్కాపురం పట్టణంలోని ఓంసాయి వికాస్ విద్యానికేతన్, పేరంబజార్, తర్లుపాడు రోడ్ పాఠశాలల్లో శ్రీ పంచమి, సరస్వతీ మాత పూజ అక్షరాభ్యాసం కార్యక్రమాలను పాఠశాల కరస్పాండెంట్ పి.వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపాల్స్ రాధారాణి, వై.చలమయ్య లు అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులందరికీ పలకలు,బలపాల ప్యాకెట్స్, స్వీట్స్ అందజేసి అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.

## షార్ట్ సర్క్యూట్ బాధితులకు అన్నా ఆర్థిక సాయం



అగ్ని న్యూస్,తర్లుపాడు: షార్ట్ సర్క్యూట్ బాధితులకు గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం వైకాపా ఇంచార్జీ అన్నా రాంబాబు ఆర్థిక సాయం అందించారు.మండలంలోని పోతలపాడు ఎస్సీ కాలనీలో షార్ట్ సర్క్యూట్ తో రాచేటి కిషోర్ అనే వ్యక్తి ఇల్లు దగ్ధమవడంతో విషయం తెలుసుకొని వారికి రూ20 వేలు ఆర్థిక సాయం అందజేసి వారికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, వైసిపీ నాయకులు కొండారెడ్డి, పోతలపాడు సర్పంచ్ గాయం శ్రీనివాసరెడ్డి లు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## లోక్ అదాలత్ లలో ఇరు వర్గాలకు సమన్యాయం

### - జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ



అగ్ని న్యూస్, గిద్దలూరు: లోక్ అదాలత్ లో ఇరు వర్గాలకు సమన్యాయం జరుగుతుందని జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ పేర్కొన్నారు. మార్చి 9 న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ పై గిద్దలూరు లోని న్యాయ వాదులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువగా సివిల్ కేసులు రాజీ పడదగిన క్రిమినల్ కేసులను ఇరు వర్గాలతో వ ఆట్లాడి రాజీ చేయాలని కోరారు.లోక్ అదాలత్ లో రాజీ పడిన కేసుల్లో ఇరు వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందని వారి సమయం, డబ్బు ఆదా అవుతుందని తెలిపారు.అలాగే రెవిన్యూ, బ్యాంక్, బి.యస్.ఎన్.ఎల్, మునిసిపల్ కు సంబంధించిన కేసులు కూడా ప్రీలిటీగేషన్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు యస్.కె.యాసిన్ భాష, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## వైకాపా నుండి తెదేపా లోకి

## 200 కుటుంబాలు



అగ్ని న్యూస్,త్రిపురాంతకం: మండలంలోని రాజుపాలెం గ్రామం నుండి వైపాలెం తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో వైసిపి పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ లోకి చేరిన 200 కుటుంబాలు చేరాయి.వీరిని ఎరిక్షన్ బాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు కార్యక్రమంలో మార్కాపురం నాయకులు కందుల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ ఆరోగ్య సేవలు అందించేందుకే ఆరోగ్య సురక్ష ఫేజ్ 2



అగ్ని న్యూస్,గిద్దలూరు: ప్రజలందరికీ ఆరోగ్య సేవలు అందించేందుకే ఆరోగ్య సురక్ష ఫేజ్ 2 కార్యక్రమం అని చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య తెలిపారు. పట్టణంలో పాతాళ నాగేశ్వర ఆలయం సమీపంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ -2 కార్యక్రమమును చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య బుధవారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆర్ డి రామకృష్ణ, ఖాతా దీపిక , కమీషనర్ వి శ్రీనివాసరావు 13వ వార్డ్ కౌన్సిలర్ మానం బాలిరెడ్డి ,12వవార్డ్ కౌన్సిలర్ పెద్ద వలి, కో ఆప్షన్ సభ్యులు మస్తాన్ , స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు బండారు నిర్మలా దేవి , బ్యాటరీ కోటి రెడ్డి పాలకవీటి చెన్నయ్య , ఏఈ శంకర్ నాయక్ , శానిటరీ ఇన్స్పెక్టర్ టపావలి , డాక్టర్ షరీఫ్ , డాక్టర్ భార్గవ , సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం సిబ్బంది, ఆశా వర్కర్లు,వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే - కందుల





అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్రంలో రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని జవహర్ నగర్ లో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో మార్కాపురం పట్టణ క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిల సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి క్లస్టర్,యూనిట్, బూత్ ఇన్చార్జిలు నేటి నుండే బూత్ లలో పని ప్రారంభించాలని ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన పనిని అత్యంత వేగంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. గత 20 సంవత్సరం నుండి మార్కాపురం ప్రజల కోసం కష్టపడ్డానని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం ను మంచి మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి , వక్కలగడ్డ మల్లికార్జున, తాళ్లపల్లి సత్యనారాయణ, నాలి కొండయ్య యాదవ్, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు పాల్గొన్నారు

## 2 వ వార్డులో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం



అగ్ని న్యూస్,మార్కాపురం:మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు వారి సతీమణి కందుల వసంతవ్మ ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని 2 వ వార్డులో ఎస్టేట్ లో బుధవారం కౌన్సిలర్ పిన్నిక ఆదిలక్ష్మి మల్లికార్జున ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలను కనుక్కొని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు మహిళలు, 2 వ ఎస్టేట్ లో తెలుగు మహిళలు , పట్టణ తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శరవేగంగా మార్కాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి

**- డిఆర్ యుసీసి సభ్యులు ఆర్ కెజె నర్శింహం**

అగ్ని న్యూస్,మార్కాపురం: గుంటూరు డివిజన్ పరిధిలోని మార్కాపురం రైల్వే స్టేషన్ శీఘ్రగతిన అభివృద్ధి చేస్తున్నట్లు గుంటూరు డివిజన్ డిఆర్ యుసీసి సభ్యులు ఆర్ కెజె నర్శింహం తెలిపారు. మార్కాపురం రైల్వే స్టేషన్ ను పర్యాటక ప్రాంతాల అభివృద్ధి లో భాగంగా ఎన్ ఎస్ జి 5 నుండి ఎన్ ఎస్ జి 4 కు అప్ గ్రేడ్ చేయబడిందన్నారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లేందుకు దేశవ్యాప్తంగా భక్తులు మార్కాపురం రైల్వే స్టేషన్ కు చేరుకుంటుండడాన్ని దృష్టి లో ఉంచుకుని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రెండు ప్లాట్ఫారం లలో రెండు లిఫ్టులు, రెండు ప్లాట్ ఫారం లలో రూఫ్, ప్రయాణికుల డార్మెటరీ ,ఏసి వెయిటింగ్ హాల్ వంటి అధునాతన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని అన్ని రైల్వే స్టేషన్లలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.పదవీకాలం మరో ఆరునెలలు పొడిగింపు: డిఆర్ యుసీసి సభ్యులుగా పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తున్నట్లు గుంటూరు డివిజనల్ మేనేజర్ అధికార ఉత్తర్వులు వెల్లడించారని తెలిపారు. 30 డిసెంబర్ 2023 నుండి 30జూన్ 2024 వరకు డిఆర్ యుసీసి సభ్యులుగా కొనసాగనున్నట్లు తెలిపారు. పదవీకాలం పొడిగింపు పట్ల డిఆర్ఎం, రైల్వే అధికారులకు ఆర్కేజే నరసింహారావు కృతజ్ఞతలు తెలిపారు.

Cell:9052053003

RR MAN POWERS Your Success is Our Motivation

R R MAN POWER SERVICES

: Our Services :

Security,Bouncers,House Keeping Service,
Garden Work Service,office Boys Service.





Door No .1-0,
Markapur Court Center, 4th Class Employees Complex,
MARKAPUR ,Prakasam Dist, Andhra pradesh,
aravind@rrmanpowers.com
info@rrmanpowers.com
www.rrmanpowers.com

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## నిరసన కార్యక్రమాలు చేపట్టిన ఉద్యోగులు



అగ్ని న్యూస్, మార్కాపురం: జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద, సబ్ ట్రెజరీ కార్యాలయం వద్ద, వివిధ ఆఫీసుల వద్ద బుధవారం ఏపీఎన్జీవో అసోసియేషన్ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎన్జీవో సంఘం నాయకులు ఆర్ నాగేంద్ర రెడ్డి ,రమేష్ రెడ్డి, వడ్లమాని శ్రీనివాస్, కుందూరు రమణారెడ్డి, అబ్దుల్ ఖాదర్, ఎస్ టి ఓ కృష్ణ, మెడికల్ డిపార్ట్మెంట్ రవికిరణ్ ,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ రవిచంద్రబాబు, భగత్ జ్యోతి లక్ష్మి జయ, తదితర ఉద్యోగ ఉపాధ్యాయులు నిరసనలకు నాయకత్వం వహించారు.

# రెండు పొగాకు బ్యారెన్లు దగ్ధం



## - 16 లక్షల రూపాయల ఆస్తినష్టం

అగ్ని న్యూస్, చీరాల: నాగులుప్పలపాడులో రెండు పొగాకు బ్యారెన్లు దగ్ధమైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ప్రమాదవుశాత్తు జరిగిన ఈ ఘటనలో లక్షల రూపాయల ఆస్తినష్టం వాటిల్లింది. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న చీరాల ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ముఖ్యంగా చీరాల హెచ్.జి.ఎన్ పాదర్తి శ్రీను మంటలను అదుపు చేయడంలో ఇష్టంతో విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 16 లక్షల రూపాయల ఆస్తినష్టం జరిగిందని బ్యారన్ యజమాని తోకల రఘునాధబాబు తెలిపారు. ఒక్కో బ్యారెన్లో 12 వందల పొగాకు కర్రను ఉంచారని రెండు బ్యారెన్లలో 2,400 పొగాకు కర్ర ఉన్నట్లు తెలిపారు. ఒక్కో బ్యారెన్లలో 3 లక్షల రూపాయల సరుకు ఉందని, రెండు బ్యారెన్లలో సరుకు మొత్తం విలువ దాదాపు 6 లక్షల రూపాయల విలువ ఉంటుందని తెలిపారు. అంతే కాకుండా బ్యారెన్లు రెండు మళ్ళీ మరమత్తులు చేయాలంటే కనీసం 10 లక్షల రూపాయల వరకు ఖర్చుఅవుతుందని తెలిపారు. కావున పొగాకు బోర్డు వారితోపాటు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతుకు తగిన నష్టపరిహారం కల్పించాలని కోరుతున్నారు.



# ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం చేస్తున్న అధికారులు





అగ్ని న్యూస్, ఒంగోలు: నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఒంగోలు నగరంలోని పేదలకు మల్లేశ్వరపురం, అగ్రహారం, వెంగముక్కలపాలెంలో సకల సౌకర్యాలతో కూడిన లేఅవుట్లలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడానికి అవసరమైన చర్యలు ముమ్మరం చేసినట్లు జిల్లా కలెక్టర్ .ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు.ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ పట్టాల పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బుధవారం ఆయన మల్లేశ్వరపురంలో ఈ లేఅవుట్లో చేస్తున్న జంగిల్ క్లియరెన్స్, పెగ్ మార్కింగ్ పనులను పరిశీలించడంతోపాటు ముఖ్యమంత్రి పాల్గొనే బహిరంగ సభకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల పట్టాలతోపాటు కన్వేయన్స్ డీడ్స్ కూడా ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు ఇళ్ల పట్టాల పంపిణీకి అవసరమైన 436 ఎకరాల భూమిని ఇప్పటికే సేకరించామని తెలిపారు. వీటికి అవసరమైన సుమారు రూ.210 కోట్లను ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసిందని, ఈ లేఅవుట్ అభివృద్ధికి రూ.21 కోట్లకు పైగా విడుదల చేసిందన్నారు. దాదాపు ఇరవై రెండు వేల మంది లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను అధికార యంత్రాంగం రాత్రింబవళ్లు యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. భూములకు సంబంధించిన లీగల్,రెవెన్యూ సమస్యలు పరిష్కారమైన వెంటనే 24 గంటలలోగా సంబంధిత రైతుల బ్యాంకు ఖాతాలలో నేరుగా డబ్బులు జమ చేస్తున్నామన్నారు. నష్ట పరిహారం పొందే విషయంలో రైతులు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఒక టౌన్షిప్ లాగా లేఅవుట్ను డెవలప్ చేస్తున్నట్లు చెప్పారు. మల్లేశ్వరపురం, అగ్రహారం లేఅవుట్కు 80 అడుగులతో అప్రోచ్ రోడ్డు ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు.ప్రతి రెండు వేల మందికి ఒక సచివాలయం, అంగన్వాడీ కేంద్రం, హెల్త్ సెంటర్, ప్రాథమిక పాఠశాల ఉండేలా చూస్తున్నామన్నారు. ప్రతి వంద ఇళ్లకు ఒక కామన్ పార్కింగ్ స్థలం కూడా ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాలు, చిన్న తోపుడు బండ్లు లాంటివి ఇక్కడ పార్కింగ్ చేసుకునేలా చూస్తామన్నారు. వచ్చే వారంలో 20, 21 తేదీలలో ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి వచ్చే అవకాశం ఉందని తాత్కాలికంగా షెడ్యూల్ ఉన్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఇళ్ల పట్టాలతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా కన్వేయన్స్ డీడ్స్ కూడా ఇచ్చే కార్యక్రమానికి ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టబోతున్నట్లు చెప్పారు. దీనికి కావాల్సిన ఏర్పాట్లను కూడా వేగవంతంచేశామన్నారు. కలెక్టర్ వెంట ఇన్ఛార్జి ఆర్.డి.ఓ. లోకేశ్వరరావు, మున్సిపల్ ఇంజనీర్ రహమత్ జానీ, హౌసింగ్ పి.డి. ఈ. పేరయ్య, సర్వే ఇన్స్పెక్టర్ పి. ప్రసాద్, తహశీల్దార్ ఎం.సుజన్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు. దీనికి ముందుగా ఈ లేఅవుట్లో జరుగుతున్నపనులపై కలెక్టర్ ఎం.ఎల్.ఏ. బాలినేని శ్రీనివాస్ రెడ్డి, మేయర్ గంగాడ సుజాత లతో ప్రకాశం భవనంలో సమావేశమై అధికారులతో సమీక్షించారు.



మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్

మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.

కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)